- వీర్యంలోనూ మైక్రో ప్లాస్టిక్!: చైనా పరిశోధకులు
- 21 సెకన్లలో మూత్ర విసర్జన ఆరోగ్యకరం
- ఎదురుకాల్పుల్లో 8 మంది నక్సల్స్ హతం
- 4వేల కోట్ల విలువైన యూనివర్సిటీ జప్తు
- అడ్మిషన్ రద్దు చేసుకుంటే ఫీజు వాపస్

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




తెలంగాణ బిడ్డ రమేశ్ కార్తీక్‌కు యువ పురస్కారం

2024కు గాను సాహిత్య అకాడమీ ప్రకటన

చంద్రశేఖర్ ఆజాద్‌కు బాల సాహిత్య అవార్డు

›7


ఆదివారం SUNDAY 16.6.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 11 ‖ వెల (Price) రూ.8.00 | దశమి

ఆదివారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-52. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: దశమి తెల్లవారుజామున 4-44 వరకు. నక్షత్రం: హస్త ఉదయం 11-13 వరకు, తదుపరి చిత్త. వర్జ్యం: రాత్రి 8-06 నుంచి రాత్రి 9-52 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-12 నుంచి సాయంత్రం 6-50 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-05 నుంచి సాయంత్రం 5-58 వరకు. అమృతకాలం: లేదు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# ఇదేం కమిషన్.. మీదేం విచారణ!

## విద్యుత్తుపై విచారణ కమిషన్ చెల్లదు.. విచారణ జరిపే అర్హత మీకు లేదు



### తక్షణమే స్వచ్ఛందంగా ఆ బాధ్యత నుంచి వైదొలగండి

### జస్టిస్ నర్సింహారెడ్డికి కేసీఆర్ సూటి ఘాటు లేఖ



లేఖ పూర్తి పాఠం... 2, 3 పేజీలలో..

- పీఎస్‌యూలకు నామినేషన్‌పై పనులు చట్టబద్ధమే
- నాటి ఒప్పందాలన్నీ ప్రభుత్వాలు, పీఎస్‌యూల మధ్యే
- అలాంటప్పుడు అవినీతి, అక్రమాలు ఎలా సాధ్యం?
- గత ప్రభుత్వాన్ని తప్పుబట్టడమే పని అన్నట్టు మాట్లాడారు
- విచారణకు ముందే తీర్పిచ్చినట్టుగా మీ తీరు: కేసీఆర్



జస్టిస్ నర్సింహారెడ్డి

- విద్యుత్తుపై మా ప్రభుత్వ నిర్ణయాలన్నీ చట్టబద్ధమే
- కేంద్రం, ఈఆర్సీ ఆమోదాలు, అనుమతులున్నాయి
- ఈఆర్సీ న్యాయ ప్రాధికార సంస్థ, కోర్టుతో సమానం
- అది ఇచ్చిన తీర్పులపై కమిషన్ ఏర్పాటు చట్ట విరుద్ధం
- ఆప్టెల్, సుప్రీంకోర్టులో మాత్రమే అప్పీలుకు అవకాశం
- మాజీ జస్టిస్‌గా మీరైనా సర్కారుకు చెప్పి ఉండాల్సింది
- కమిషన్ టరమ్స్‌లో లేని అంశాలపై వ్యాఖ్యలేమిటి?
- పదేండ్ల కింద తెలంగాణలో తీవ్ర కరెంటు సంక్షోభం
- అల్లాడిపోయిన పరిశ్రమలు, రైతులు, ప్రజలు
- ఆ కష్టాలు తీర్చేందుకే ఛత్తీస్‌గఢ్ కరెంటు కొనుగోలు
- ఆ పీపీఏతోనే పీజీసీఐఎల్‌తో కారిడార్ బుకింగ్
- దక్షిణ తెలంగాణ ప్రగతి కోసమే దామరచర్లలో ప్లాంటు
- సత్వర పూర్తి కోసమే భద్రాద్రిలో సబ్‌క్రిటికల్ టెక్నాలజీ
- డాక్యుమెంట్లు, గణాంకాలతో వివరించిన కేసీఆర్

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన విచారణ కమిషన్ చెల్లదని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు స్పష్టంచేశారు. ఎంక్వైరీ కమిషన్ బాధ్యతలు స్వీకరించిన హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డికి ఈ అంశాలపై విచారణ జరిపే అర్హత లేదని తేల్చిచెప్పారు. విచారణ కమిషన్ బాధ్యతల నుంచి వెంటనే స్వచ్ఛందంగా వైదొలగాలని (రెక్యూజ్ కావాలని) జస్టిస్ నర్సింహారెడ్డికి కేసీఆర్ విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు కేసీఆర్ శనివారం జస్టిస్ నర్సింహారెడ్డికి ఒక లేఖ రాశారు. తెలంగాణలో గత పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపేందుకు గత మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్- 1952 కింద ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే విచారణను ప్రారంభించి, తెలంగాణ విద్యుత్తు సంస్థలకు చెందిన దాదాపు 25 మంది అధికారులను, మాజీ అధికారులను విచారించింది. దీంతో పాటు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కూడా ఈ నెల 15వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరుతూ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేసీఆర్ 12 పేజీల ›5వ పేజీలో

### చిట్‌చాట్ అంటూ సమాచారం మాట్లాడబోరని వర్తమానం

కేసీఆర్ లేఖపై జస్టిస్ నర్సింహారెడ్డి తర్జనభర్జన

›5

### ప్రభుత్వాల మధ్య ఒప్పందాల్లో అవినీతి జరుగుతుందా?

కేసీఆర్ తెలంగాణకు నష్టం చెయ్యరు: జగదీశ్‌రెడ్డి

కక్ష సాధింపునకే కమిషన్ ఏర్పాటు: సతీశ్‌రెడ్డి

## అంగట్లో నీట్ పేపర్

### ఖరీదు రూ.30 లక్షలు

- బీహార్‌లో లీకైన మెడికల్ ప్రశ్నపత్రం
- పరీక్షకు ఒకరోజు ముందే అందిన పేపర్
- జవాబులు బట్టీ పట్టిన 9 మంది విద్యార్థులు
- వాంగ్మూలంలో నిందితుల అంగీకారం

పట్నా, జూన్ 15: ఒకవైపు నీట్-యూజీ పరీక్షలో అక్రమాలకు తావులేదని కేంద్ర ప్రభుత్వం చెప్తుండగా బీహార్‌లో ఈ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీకి సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రశ్నపత్నం లీక్ చేయడం, రహస్య ప్రాంతానికి విద్యార్థులను తీసుకెళ్లి జవాబులు బట్టీ పట్టించడానికి పేపర్ లీకేజీ ముఠా పక్కా ప్రణాళికను అమలు చేసింది. ఇందుకుగానూ ఒక్కో విద్యార్థి నుంచి రూ.30 – 32 లక్షలు ›7వ పేజీలో



## ఆర్టీసీలో స్కాం

- ఐటీఐఎం కొనుగోళ్లలో భారీ దోపిడీ
- టెండర్లలో రహస్యం? సవరణలెందుకు?
- ఆరు గ్యారెంటీలు కాదు ఆరు కుంభకోణాలు
- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లాభమెంత ?
- సర్కారును నిలదీసిన బీఆర్ఎస్ నేత క్రిశాంక్

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు ఆరు నెలల్లో ఆరు గ్యారెంటీలే మోకానీ ఆరు కుంభకోణాలు మాత్రం చేసిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. ప్రతి శాఖలో దేన్నీ వదలకుండా ›10వ పేజీలో

## ఇది ఇందిరమ్మ రాజ్యమా?

- మాదిగల భూమి కబ్జా.. పట్టించుకోరా?
- ఎవరి భూమి వారికే అన్నరు.. ఏమైంది?
- రూ.500 కోట్ల కుంభకోణం జరిగింది
- పది రోజుల్లో సమస్యను పరిష్కరించాలి
- లేదంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా
- సర్కార్‌కు కాంగ్రెస్ నేత వీహెచ్ హెచ్చరిక



హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): మాదిగల భూమిని కబ్జా చేస్తే అడ్డుకోలేనిది ఇదేం ప్రభుత్వమని కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు సొంత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తెల్లారే కీసరలో భూ కబ్జాపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి తానే స్వయంగా ఫిర్యాదు చేశానని, అయినప్పటికీ ఒక్కరూ ›10వ పేజీలో




దంత్ కాంతి 35 లక్షలకు పైగా స్టోర్స్‌లో లభిస్తుంది. ఈ స్టోర్స్‌లో దంత్ కాంతి ఫ్రెష్ యాక్టివ్ జెల్ అని అడగండి మరియు పూర్తిగా తాజాదనాన్ని పొందండి.

కొనండి ఆన్‌లైన్‌లో – www.patanjaliayurved.net లేదా డౌన్‌లోడ్ చేయండి ORDER ME APP

మీ దగ్గర్లోని పతంజలి స్టోర్స్‌ను తెలుసుకోవడానికి స్కాన్ చేయండి


### ముగ్గురు రైతుల ఆత్మహత్య

- దిగుబడి రాక.. అప్పులు తీరక
- మనస్తాపంతో బలవన్మరణం
- ములుగు, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాల్లో ఘటనలు

›5

### ఉపాధి కరువై మరో నేతన్న బలి

కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో రైలు కింద పడి ఆత్మహత్య

›5

## 18 వేల వేతనం ఎప్పుడిస్తరు?



కోఠిలోని డీఎంహెచ్ఎస్ ఆఫీసు వద్ద ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

## ధర్నాలతో దద్దరిల్లిన తెలంగాణ

- గ్యారెంటీ వేతనం కోసం కోఠిలో ఆశల ఆందోళన.. 42శాతం కోటా కోసం హైదరాబాద్‌లో బీసీల గర్జన
- హైదరాబాద్‌లో నిరుద్యోగుల సమరభేరి.. సచివాలయ ముట్టడికి యత్నం.. పలుచోట్ల ప్లకార్డులతో ప్రదర్శన
- గ్రూప్-1 రాసింది ఎందరు?.. దరఖాస్తుదార్లపై స్పష్టత కోరుతూ ఆర్ట్స్ కళాశాల ముందు విద్యార్థుల నిరసన
- గొర్రెల పథకంపై స్పష్టత ఇవ్వండి.. కరీంనగర్‌లో ఆందోళన.. కరెంటు కోతలు, రుణమాఫీపై నిర్మల్‌లో ధర్నా
- నారు ఎండుతున్నా కరెంటివ్వరా?.. డీడీలు కట్టినం ట్రాన్స్‌ఫార్మర్ ఏది?.. కామారెడ్డిలో అన్నదాతల ఆగ్రహం
- హైవేకు భూములివ్వబోమని భూపాలపల్లి, వైరా రైతుల బైఠాయింపు.. గ్రీన్‌ఫీల్డ్ సర్వే అడ్డగింత ›6


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 65 | 139 | 233 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 161 | 266 |

Conditions Apply.

Issued in the interest of consumers


### 20 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

రాష్ట్రంలో మరోసారి ఐఏఎస్‌ల బదిలీలు

ఏడు నెలల్లో రెండుసార్లు ట్రాన్స్‌ఫర్లు ›9



### 5 గ్యారెంటీల అమలుకు కర్ణాటకలో పెట్రో వాత

పెట్రోల్, డీజిల్‌పై రూ.3 పెంపు ›7